**"అందరికీ సముచితమైన మరియు న్యాయమైన భవిష్యత్తు" పై G20 సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగం (నవంబర్ 23, 2025)**

నవంబర్ 23, 2025

"అందరికీ సముచితమైన మరియు న్యాయమైన భవిష్యత్తు - అరుదైన ఖనిజాలు; గౌరవనీయమైన పని; కృత్రిమ మేధ" అనే అంశం పై G20 శిఖరాగ్ర సమావేశం యొక్క మూడవ సెషన్‌ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగించారు. క్లిష్టమైన సాంకేతికతలను ప్రోత్సహించే విధానంలో మౌలికమైన మార్పు కోసం ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. అటువంటి సాంకేతికత అప్లికేషన్లు 'ఆర్థిక లక్ష్యాలు' కాకుండా 'మానవ విలువలు' ఆధారంగా, 'జాతీయ ప్రయోజనాలు' కాకుండా 'అంతర్జాతీయ ప్రయోజనాలు' ఆధారంగా, మరియు 'కొందరికే పరిమితం అయ్యే నమూనాలు'గా కాకుండా 'ఓపెన్-సోర్స్' ఆధారంగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. ఈ విజన్ భారతదేశం యొక్క టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లోకి భాగంగా ఉందని మరియు అది స్పేస్ అప్లికేషన్లు, AI  లేదా ప్రపంచంలోనే అగ్ర స్థానంలో ఉన్న డిజిటల్ చెల్లింపులలో అయినా గణనీయమైన ప్రయోజనాలకు దారితీసిందని ఆయన వివరించారు.

2. కృత్రిమ మేధపై మాట్లాడుతూ సమానమైన యాక్సెస్, జనాభా స్థాయి నైపుణ్య పెంపుదల మరియు బాధ్యతాయుతమైన వినియోగం ఆధారంగా అవలంబించబడుతున్న భారతదేశం యొక్క విధానాన్ని ప్రధాన మంత్రి వివరించారు. ఇండియా-AI మిషన్ కింద, దేశంలోని ప్రతి ఒక్కరికీ AI ప్రయోజనాలు అందుబాటులో ఉండేలాగా నిర్ధారించే లక్ష్యంతో అందుబాటులో ఉన్న అధిక పనితీరు గల కంప్యూటింగ్ సామర్థ్యం నిర్మించబడుతుంది అని ఆయన పేర్కొన్నారు. AI మానవ శ్రేయస్సు కోసం ఉపయోగపడాలని అని పేర్కొంటూ పారదర్శకత, మానవ పర్యవేక్షణ, రూపకల్పనలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం మరియు దుర్వినియోగాన్ని నివారించడానికి ఒక అంతర్జాతీయ విధానం ఉండాలి అని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. AI మనుషుల సామర్థ్యాలను విస్తరించాలని, కానీ అంతిమ నిర్ణయం మాత్రం మానవులదే ఉండాలి అని ఆయన ప్రధానంగా పేర్కొన్నారు. 'సర్వజనం హితయ, సర్వజనం సుఖయ' [అందరికీ సంక్షేమం, అందరికీ సంతోషం] అనే ఇతివృత్తంతో భారతదేశం ఫిబ్రవరి 2026 లో AI ఇంపాక్ట్

సమ్మిట్‌ను నిర్వహిస్తుందని మరియు ఈ కార్యక్రమంలో భాగం అవ్వమని అన్ని G20 దేశాలను ఆహ్వానిస్తున్నట్లుగా ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

3. AI యుగంలో మన విధానం 'నేటి ఉద్యోగాలు' నుండి 'రేపటి  సామర్థ్యాలు'కు వేగంగా మార్చవలసిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. న్యూఢిల్లీ G20 సదస్సులో టాలెంట్ మొబిలిటీ పై జరిగిన పురోగతిని గుర్తుచేస్తూ, రాబోయే సంవత్సరాల్లో టాలెంట్ మొబిలిటీ కోసం ఈ సమూహం ఒక గ్లోబల్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని ఆయన ప్రతిపాదించారు.

4. ప్రపంచ శ్రేయస్సు కోసం భారతదేశం యొక్క సందేశం మరియు నిబద్ధతను ప్రకటించడం ద్వారా స్థిరమైన అభివృద్ధి, విశ్వసనీయమైన వాణిజ్యం, ఆర్థిక న్యాయం మరియు ప్రతి ఒక్కరూ వృద్ధి చెందే పురోగతికి కట్టుబడి ఉంది అని ప్రధాన మంత్రి ముగించారు. ప్రధాన మంత్రి యొక్క పూర్తి వ్యాఖ్యలను [ఇక్కడ] చూడవచ్చు.

జోహన్నెస్‌బర్గ్

నవంబర్ 23, 2025